# ఓటు వేయడానికి నమోదు చేసుకోండి!

Official Information

## మీ ఉనికి ని నిరూపించుకోవడానికి కేవలం 5 నిమిషాలు మాత్రమే పడుతుంది.

రాబోయే రాష్ట్ర వ్యాప్త డైరెక్ట్ ప్రైమరీ ఎన్నికలలో మీ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవసరమైనవన్నీ లాస్ ఏంజిల్స్ కౌంటీ రిజిస్ట్రార్-రికార్డర్/కౌంటీ క్లర్క్ (ఆర్ఆర్/సిసి) వద్ద అందుబాటులో ఉన్నాయి! నమోదు చేసుకోవటం వల్ల త్వరగా మరియు సులభంగా ఓటు వెయ్యొచ్చు. ఇది మీరు ఆన్ లైన్ లో కూడా చెయ్యవచ్చు.

ఎన్నికలకు ఎలా సిద్ధం కావాలో మరియు మీ ఓటింగ్ ప్రణాళికను ఎలా రూపొందించుకోవాలో తెలుసుకోండి.

## నేను ఓటు వేయడానికి ఎలా నమోదు చేసుకోవాలి?

మీరు ఇటీవల వేరే ప్రాంతానికి మారినట్లయితే, మొదటిసారి ఓటు వేస్తున్నట్లయితే, లేదా ఎల్.ఏ. కౌంటీకి కొత్తవారైతే, మెయిల్ ద్వారా ఓటు వేసే బ్యాలెట్ పత్రాన్ని పొందడానికి మీరు తప్పనిసరిగా మే 18, 2026 లోపు ఓటు వేయడానికి నమోదు చేసుకోవాలి.

ఓటు వేయడానికి నమోదు చేసుకోవాలి. దీన్ని కోసం అత్యంత సులభమైన మార్గం ఉంది. అది PLAN.LAVOTE.GOV ను సందర్శించడం.

ఒకవేళ మీరు గడువును కోల్పోయినా, మీ ఓటు వేయడానికి వెళ్ళినప్పుడు ఏదైనా ఓటింగ్ కేంద్రంలో నమోదు చేసుకోవచ్చు.



## 2026 రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రైమరీ ఎన్నికల ముఖ్యమైన తేదీలు

**ఏప్రిల్ 30**
మెయిల్ ద్వారా ఓటు వేసే బ్యాలెట్‌లు రావడం ప్రారంభమవుతాయి మరియు డ్రాప్ బాక్స్‌లు తెరుచుకుంటాయి

**మే 18**
మెయిల్ ద్వారా ఓటు వేసే బ్యాలెట్‌ను స్వీకరించడానికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి చివరి రోజు

**మే 23**
ప్రత్యక్ష ఓటింగ్ కోసం మొదటి ఓటింగ్ కేంద్రాలు తెరుచుకుంటాయి

**మే 30**
అన్ని ఓటింగ్ కేంద్రాలు తెరుచుకుంటాయి
ఉదయం 10:00 నుండి సాయంత్రం 7:00 వరకు

**జూన్ 2**
ఓటు వేయడానికి చివరి రోజు!
ఉదయం 7:00 నుండి రాత్రి 8:00 వరకు

Official Information

# నా ఓటింగ్ ఎంపికలు ఏమిటి?

మీ బ్యాలెట్‌ను వేయడానికి మీకు ఈ క్రింది సౌకర్యవంతమైన, అనుకూలమైన ఎంపికలు ఉన్నాయి:

## 1. ఏప్రిల్ 30 నుండి బ్యాలెట్ డ్రాప్ బాక్స్‌లో వేయండి.

మీ సమయాన్ని ఆదా చేసుకోండి మరియు క్యూలలో నిలబడకుండా జాగర్తపడండి! మీరు మీ బ్యాలెట్‌ను ఎల్.ఏ. కౌంటీ అంతటా ఉన్న 400+ అధికారిక బ్యాలెట్ డ్రాప్ బాక్స్ ప్రదేశాలలో ఏదో ఒకదానిలో తిరిగి ఇవ్వవచ్చు. PLAN.LAVOTE.GOV ద్వారా మీకు సమీపంలోని బ్యాలెట్ డ్రాప్ బాక్స్‌ను కనుగొనండి.

## 2. తపాలా ద్వారా ఓటు వేయండి.

ఏప్రిల్ 30వ తేదీ నుండి ఎల్.ఏ. కౌంటీలోని ప్రతి నమోదిత ఓటరుకు బ్యాలెట్ పత్రాలు తపాలా ద్వారా పంపబడతాయి. దానిని పూరించి, రిటర్న్ ఎన్వలప్‌పై సంతకం చేసి, వీలైనంత త్వరగా — అంటే ఎన్నికల రోజుకు కనీసం 7 రోజుల ముందుగా — తిరిగి పంపండి.

## 3. మే 23వ తేదీ నుండి ఏదైనా ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించండి.

ఎల్.ఏ. కౌంటీ ఓటర్లు ఏదైనా ఓటింగ్ కేంద్రంలో తమ ఓటును వేయవచ్చు. మీకు సమీపంలో ఉన్న కేంద్రాన్ని PLAN.LAVOTE.GOV ద్వారా కనుగొని, ఎన్నికల రోజుకు ముందే మీ ఓటింగ్ ప్రణాళికను సిద్ధం చేసుకోండి!

